తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 23 డిసెంబర్ 2024 | పేజీలు-14

## ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డు అందుకున్న లయన్ తెప్ప శీనివాస్



# గులాబీ ముళ్లేనా?



## నేతలను చుట్టుముడుతున్న కేసులు

**హైదరాబాద్**

అధికారం కోల్పోయిన తర్వాత తొలి ఏడాది బీఆర్ఎస్ పార్టీకి ప్రశాంతంగా గడిచి పోయింది. కేవలం ఢిల్లీ లిక్కర్ కేసు తప్పితే పెద్దగా ఇబ్బందులు రాలేదు. కాకపోతే నేతలు వలసపోవడం కాస్త కుంగ దీసింది. ఇప్పటికే ఆ పార్టీని మేడిగడ్డ బ్యారేజ్ అంశం, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వీటికి సంబంధించి విచారణ జోరుగా సాగుతోంది. వచ్చే నెల చివరికి నివేదిక రానుంది. దీనికితోడు ఫార్ములా ఈ -రేస్, ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్టు వంటి కొత్త సమస్యలు తరుముకుంటూ వచ్చేశాయి. దీంతో ఏం చెయ్యాలో తెలియక తికమకపడుతున్నారు కీలక నేతలు.పదేళ్లు అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ నేతలకు అతి విశ్వాసం అమాంతంగా పెరిగిపోయింది. దాని ఫలితమే ఈ సమస్యలకు కారణం. ఈ లెక్కన కారు పార్టీ నేతలు కోరి తెచ్చుకున్న కష్టాలేనన్న మాట. ఆనాటి పాలకులు చాలా లాజిక్‌లు మిస్సయ్యారు.రాజకీయ నేతలు ఎక్కువ కాలం అధికారంలో ఉండరన్నది తొలి పాయింట్. రాజకీయాల్లో ఉంటారు.. కానీ అధికారం తక్కువ సమయంలో ఉంటారన్నది రెండోది. అధికారంలో ఉన్నప్పుడు అత్యంత బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడే చూస్తున్నాం.తామే అధికారంలో ఉంటామనే అతి విశ్వాసం కూడా బీఆర్ఎస్‌ను కిందికి పడేలా చేసింది. ఒక్కోసారి తొందరపాటు చర్యలు నేతల మెడకు చుట్టు కుంటాయి. నిబంధనలు అతిక్రమించి చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవడం మరింత ఇబ్బందులకు గురి చేస్తుంది. అధికారం పోయిన తర్వాత పైసమస్యలు నష్టాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.కేటీఆర్ చేసిన పనే - మిగతా2లో

## నూతన ఒరవడికకు... మెదక్ అభివృద్ధికి ఓనమాలు తీర్చిదిద్దిన....

- మెతుకుసీమ సభ్యసాభి... డా. మైనంపల్లి రోహిత్
- అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలే
- ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏ ప్రభుత్వాల్లో కూడా ముఖ్యమంత్రులు, గవర్నర్ లు మెదక్ ను చూడలేరు
- గత ప్రభుత్వాల్లో ముఖ్యమంత్రి హెూదాలో ఏడుపాయలను దర్శించుకున్న పాపాన పోలేరు
- ఎన్నడూ లేని విధంగా మెదక్ వైపు చూస్తున్న రాష్ట్ర నాయకులు
- ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే చర్చి అభివృద్ధికి 29 కోట్లు తీసుకువచ్చా
- రాష్ట్ర గవర్నర్ గా మొట్టమొదటి సారి చర్చిని సందర్శించడం వరం
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



## గ్రాన్ వేల్స్ పరిశ్రమ ఘన కార్యం

- బలవంతంగా పనిచేస్తూ కార్మికుని ప్రాణాలను పణంగా పెడుతున్న పరిశ్రమ
- కార్మికుడు వద్దని వారించిన బలవంతంగా రంగులు వేయించి.తన ప్రాణాల మీదికి తెచ్చిన పరిశ్రమ ప్రతినిధి
- విద్యుత్ వైర్ తగిలి పూర్తిగా కాలిపోయిన కార్మికుడు బచ్చు షేక్ ను గుట్టు చప్పుడు కాకుండా ఆస్పత్రికి తరలించిన పరిశ్రమ యజమాన్యం
- ఈ ఘటనపై మాకెమి సమాచారం లేదంటున్న అధికారులు
- పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలంటున్న కార్మిక సంఘాలు



# నూతన ఒరవడికకు...
# మెదక్ అభివృద్ధికి ఓనమాలు తీర్చిదిద్దిన....

**మెదక్ ప్రతినిధి( ప్రజాజ్యోతి )**

మెదక్ నియోజక వర్గానికి గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నయాపైసా అభివృద్ధి చెందింది ఏమి లేదని... కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గెలుపొందిన సంవత్సరంలోపే మెదక్ నియోజక వర్గానికి దాదాపు 200 కోట్ల రూపాయలతో అనేక విధాలుగా అభివృద్ధికి శ్రీకారం చుట్టానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మెదక్ చర్చికి తొలి సారి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం తెలియజేశారు. అనంతరం చర్చి యొక్క విశిష్టతను రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాను పూర్వ వైభవం తీసుకురావడానికి నూతన ఒరవడికతో... ఓనమాలను తీర్చిదిద్దుతానని... మెదక్ ను అన్ని రకాలుగా విద్యా, వైద్యం రంగాల్లో ముందజలో ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఒక్కసారి కూడా ఎ ఎమ్మెల్యే తీసుకురాని విధంగా ఎమ్మెల్యే గా గెలుపొందిన ఏడాది లోపే చర్చి అభివృద్ధికి 29 కోట్ల 18 లక్షల రూపాయలను ప్రభుత్వం నుండి విడుదల చేయించి కులమతాలకు అతీతంగా ఉందనడం ఇది ఒక నిదర్శనం అని ఆయన అన్నారు.రాష్ట్ర గవర్నర్ రావడం గొప్ప వరం...!!

చరిత్రలో మెదక్ జిల్లాకు ఉన్న కీర్తిప్రతిష్ఠలను గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం భంగం కల్గించదని... కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి మెదక్ జిల్లాకు పూర్వవైభవం తీసుకువస్తానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాల్లో భాగంగా మెదక్ చర్చిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ రావడం... ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం గొప్ప వరం అని ఆయన అన్నారు. తొలిసారి 25న ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాక...!! గత ప్రభుత్వాలలో.... మెదక్ లోని ఏడుపాయల వనదుర్గమాతాను తెలంగాణ రాష్ట్రమే కాకుండా పక్కన్న ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అనేక మంది లక్షలాదిగా భక్తులు వస్తూ ఏడుపాయల దుర్గమ్మను వారి మ్రొక్కులను మ్రొక్కుతూ... చెల్లించుకుంటూ వెల్తారని... అదే విధంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చికి రాష్ట్ర గవర్నర్ లు, ముఖ్యమంత్రులు రాలేరని... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేసిన వెంటనే మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి హోదాలో తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రావడం శుభసూచకం అని ఆయన గుర్తుచేశారు. వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాలను ఘనంగా చేసుకుందాం...

డిసెంబర్ 25 నాటికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి కి వందేళ్ళ పూర్తికావడం ఎంతో సంతోషకరంగా ఉందని... ఒక ఆనందకరమైన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలతో పాటు వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాలను అందరం కలిసికట్టుగా ఘనంగా నిర్వహించుకుందామని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మెదక్ చర్చికి రాష్ట్ర గవర్నర్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేర్కొన్నారు.

# గ్రాన్ వేల్స్ పరిశ్రమ ఘన కార్యం

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(డిసెంబర్22)**




ఓ పరిశ్రమ యజమాన్య నిర్లక్ష్యం.అందులో పని చేసే కార్మికుని ప్రాణాల మీదికి వచ్చింది.ఇప్పుడు ఆ కార్మికుడు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న గ్రాంన్ వెల్స్ పరిశ్రమలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన బచ్చుశేక్ అనే కార్మికుడు పెయింటర్ గా ఈ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రోజున మధ్యాహ్న సమయంలో విద్యుత్ వైర్లు ఆనుకొని ఉన్న గోడ పైకి ఎక్కి రంగులు వేయవలసిందిగా పరిశ్రమ ప్రతినిధి ఆదేశించారు. కానీ కార్మికుడు బచ్చు షేక్ గోడ పైకి ఎక్కి రంగులు వేయడానికి నిరాకరించాడు.ఆ పరిశ్రమ ప్రతినిధి బలవంతంగా ఆ గోడ పైకి ఎక్కించడంతో పక్కనే విద్యుత్ సప్లై ఉన్న వైర్లు బచ్చు షేక్ కు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి బచ్చు షేక్ ముఖం.ఒకవైపు చేయి. కాలు.పూర్తిగా కాలిపోయి కింద పడిపోయినట్లు బచ్చు షేక్ తో కలిసి పనిచేసిన కార్మికులు తెలిపారు.స్పృహ తప్పి పడిపోయిన బచ్చుశేక్ ను హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. అధికారులకు సమాచారం ఇవ్వని పరిశ్రమ యజమాన్యం గురువారం రోజు మధ్యాహ్నం పరిశ్రమలో జరిగిన ఈ ఘటనపై పరిశ్రమ యజమాన్యం పరిశ్రమ కర్మాగారాల అధికారి కి. గాని స్థానిక పోలీసుల కు గాని సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఈ పరిశ్రమ కార్మికుల భద్రత నియమ నిబంధనలను పాటించడం లేదని పరిశ్రమలో చాలాసార్లు ప్రమాదాలు జరిగాయని గుట్టుచప్పుడు కాకుండా ప్రమాదాలకు గురైన కార్మికులను ఆసుపత్రి తరలించి తూతూ మంత్రంగా వైద్య చికిత్సలు నిర్వహించి చేతులు దులుపుకుంటుందని.ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులు పొట్ట చేత పట్టుకొని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తున్నారని అందుకే వారి ప్రాణాలు అంటే పరిశ్రమ యజమాన్యానికి చులకన భావం అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్య నియమాలు నిబంధనలు పాటించని పరిశ్రమ

కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలను పాటించకుండా విచ్చలవిడిగా వర్షపు నీరు ఆసరా చేసుకుని కాలుష్య జలాలను వదిలి చెరువుల.కుంటలను నాశనం చేస్తున్నా ఈ పరిశ్రమపై స్థానిక ప్రజలు పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై విచారణ చేయగా బహిరంగంగా కాలుష్య జలాలను విడుదల చేస్తూ పిసిబి అధికారులకు పట్టుబడ్డారు.దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు నవంబర్ 30వ తేదీన 8 లక్షల జరిమాను విధిస్తూ 24 లక్షల బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని పరిశ్రమకు తాఖీదులు జారీ చేశారు.

## గులాబీ ముళ్లేనా?

-మొదటిపేజీ తరువాయి

ఓ ఎగ్జాంపుల్. గత ప్రభుత్వంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రి అని చాలామంది నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతారు. నన్నెవరు ఏం చేస్తారు.. అధికారం మా శాశ్వతం అని అనుకున్నారు. అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.ఫార్ములా ఈ -రేస్ గురించి కేబినెట్ దృష్టికి తెస్తే సంతకాలు పెట్టకుండా ఆపే శక్తి ఎవరికైనా ఉందా? కేబినెట్ అప్రూవల్ అనేది ఐదు నిమిషాల పని. హెచ్ఎండీఏకు ఎలాగూ కేటీఆర్ డిపార్టుమెంట్. దానికి ఛైర్మన్ ముఖ్యమంత్రి, ఉపాధ్యక్షుడు కేటీఆర్. ఇక ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ గురించి అప్పటి మంత్రి హరీష్‌రావు ఫోన్ చెప్పినా సరిపోయేది. ఆ తర్వాత ఆర్బీఐ నుంచి అనుమతి ఈజీగా అయ్యేది.వీటిని కేటీఆర్ ఎందుకు ఉపయోగించులేదన్నది అసలు విషయం. అంటే దీని వెనుక ఏదో జరిగిందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా మొదలైపోయింది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి పుస్తకాలు చదువుతానని ఓపెన్ గా చెప్పారు కేటీఆర్. పాదయాత్ర చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని నోరు జారడం వంటివి ఒక్కోసారి వెంటాడుతాయి.ముఖ్యనేతలకు కేసులు వెంటాడడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు మిగతా నేతలు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. కుదురుకుంటే ఓకే.. లేకుంటే అన్నీ సర్దుకుని కారు దిగే ఆలోచన కొందరున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## అల్లు అర్జున్ వెంటనే సీఎంకు క్షమాపణ చెప్పాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ నటుడు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడిగా తన ఇమేజ్ దెబ్బతీశారంటూ అర్జున్ మాట్లాడటం సరికాదన్నారు. నిన్న సాయంత్రం(శనివారం) జరిగిన ప్రెస్?మీట్?లో అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్?ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనటం హాస్యాస్పదమన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక నుంచి బెనిఫిట్ షోలు ఉండవని కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి స్పష్టం చేశారు.

**అల్లు అర్జున్ అన్నమాటలు వెనక్కి తీసుకోవాలి**

మరోవైపు ఇదే అంశంపై పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా స్పందించారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ తెలిపారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సామాన్యులను కష్టపెడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించే ప్రయత్నం చేస్తే స్వాగితించాల్సింది పోయి, వెంటనే సినీ నటుడు అల్లు అర్జున్ ప్రెస్?మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని బలుమూరు వెంకట్ ప్రశ్నించారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై నటుడు అల్లు అర్జున్ ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకుని అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని బల్మూరి వెంకట్? డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరు తప్పు చేసినా ప్రజా ప్రభుత్వంలో న్యాయం, ధర్మం వైపు అండగా నిలవాల్సిన బాధ్యత సీఎంకు ఉంటుందని అదే విషయాన్ని రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో తెలియజేస్తే ఆ వెంటనే అర్జున్ మీడియా సమావేశం పెట్టడం సరిగాదని వెంకట్ మండి పడ్డారు.

**అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చింది**

సినీ ప్రముఖులు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, అదే సమయంలో మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరముందని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ సూచనలు చేస్తే అల్లు అర్జున్ ప్రెస్?మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తుందని దానిలో భాగంగానే అల్లుఅర్జున్ సినిమాకు టికెట్ రేట్లు పెంచి ఆదుకున్న విషయాన్ని చామల గుర్తుచేశారు. ‘సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన గురించి సీఎం వాస్తవాలు ప్రజలకు వెల్లడిస్తే హీరో అల్లు అర్జున్ ప్రెస్?మీట్ పెట్టి ఎవరో రాసిచ్చిన నోట్ చదివి వెళ్లిపోయారు తప్ప,

# శ్రీనివాస్ యాదవ్ కు పరమర్శా



(ప్రజాజ్యోతి డిసెంబర్22/తలకొండపల్లి)

శ్రీనివాస్ యాదవ్ కు పరమార్శ పరామర్శ తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యులు. జంగయ్య ఇటీవల మరణించారు.ఆదివారం నాడు వెల్జాల్ గ్రామంలో శ్రీనివాస్ యాదవ్ ను నాగర్ కర్నూల్ మాజీ, జడ్పీటీసీ, ఎంపీపీ కోటయ్య యాదవ్, ఎండబెట్ల మాజీ ఎంపీటీసీ అర్జునయ్య యాదవ్ పరామర్శించి వారి తండ్రి జంగయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ యాదయ్య, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ పెట్ పేరెంట్ సర్వే వివరాలను విడుదల చేసిన మార్స్

ముషీరాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :

పెట్ కేర్, న్యూట్రిషన్ లో గ్లోబల్ లీడర్ అయిన మార్స్ పెట్ కేర్ తన గ్లోబల్ పెట్ పేరెంట్ సర్వే వివరాలను విడుదల చేసింది. ఈ సందర్భంగా మార్స్ పెట్‌కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ మూర్తి మాట్లాడుతూ తమ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 20 వేల మందికి పైగా పెంపుడు జంతువుల యజమానులు(కుక్కలు, పిల్లులు) విస్తరించిందని, వీరిలో భారత దేశంలో వెయ్యి మంది ఉన్నారని తెలిపారు. పెంపుడు జంతువుల యజమానుల్లో 2/3 మంది తమ కుక్క లేదా పిల్లిని వారి జీవితంలో అత్యంత ముఖ్యమైన విషయంగా చూస్తున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులతో మార్స్ కు మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పలు నగరాల్లో జంతు సంక్షేమ సంస్థలతో భాగస్వామ్యం వంటి కార్యక్రమాలు తమ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు.

# 'ఎన్ఎస్‌డీసీ-పిడబ్ల్యూ' ఆధ్వర్యంలో 'బిగ్' కార్యక్రమం



ముషీరాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ (ఎన్ఎస్‌డీసీ ) ఒక భారతీయ ఎడ్‌టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా(పిడబ్ల్యూ), సంయుక్తంగా భారత్ ఇన్నోవేషన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్(బిగ్) అని పిలిచే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాయని ఎన్ఎస్‌డీసీ సీఈఓ, ఎన్ఎస్‌డీసీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ వేద్ మణి తివారీ, పిడబ్ల్యూ వ్యవస్థాపకుడు, సీఈఓ అలఖ్ పాండే ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది భారతదేశాన్ని గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చే దృక్పథాన్ని సాకారం చేసే దిశలో ఒక అడుగును సూచిస్తుందన్నారు. పాఠశాలల్లో, 11, 12 తరగతుల నుంచి నైపుణ్య శిక్షణను లాంఛనప్రాయంగా ప్రారంభించి విభిన్న స్థాయి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటుందని అన్నారు.

# ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డు అందుకున్న లయన్ తెప్ప శీనివాస్

**- అభినందించిన లయన్స్ క్లబ్ సభ్యులు**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)



లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ తెప్ప శీనివాస్ ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డును అందుకున్నారు. ఈనెల 19 నుండి 21 వరకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ సౌకర్యాలు గల హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో 12 దేశాల లయన్స్ సభ్యులు పాల్గొన్న "ఇసమే శిబిరాన్ని"తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ శర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ ఫాబ్రిసియో ఓలివేరా ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్ సేవలు విస్తరింప చేయాలని లయన్స్ క్లబ్‌లో సభ్యులను పెంచి వారి ద్వారా సమాజానికి అనేక సేవలు అందించాలని కోరారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పన్ గా లయన్ తెప్ప శ్రీనివాస్ అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను శిబిరాన్ని విజయవంతం చేసి మరెన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా ఉంటున్నందుకు గాను ఇంటర్నేషనల్ అప్రియేషన్ అవార్డును అందుకున్నారని అన్నారు. లయన్ తెప్ప శ్రీనివాస్ తోపాటు లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ, డిస్టిక్ చైర్మన్ హకీమ్ విశ్వప్రసాద్ అప్రియేషన్ అవార్డు అందుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మంది అనాథ బాలలకు విలువైన నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది. అవార్డు అందుకున్న తెప్ప శీనివాస్, సూరంపల్లి రాధాకృష్ణ, హకీమ్ విశ్వప్రసాద్ లను సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో LCFI చైర్పర్సన్ పట్టి హిల్, ఇంటర్నేషనల్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఏ.పీ.సింగ్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు,పి. ఐ. డి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఉపాధ్యాయ బృందం

జడ్చర్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)




ప్రపంచ ధ్యానం దినోత్సవ సందర్భంగా హాబిల్డ్ మరియు వరల్డ్ రికార్డ్ యూనియన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ రికార్డ్ మెడిటేషన్ ఈవెంట్ ఆన్లైన్ లో జడ్చర్ల నియోజకవర్గ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయులు తాహెర్ ఎస్ ఏ (హిందీ) రవికుమార్ పీడీ పాల్గొని ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి 2,87,711 మందితో మెడిటేషన్ చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన ఆ కార్యక్రమంలో భాగస్వామ్యమైనందున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు. హైబిల్డ్ సంస్థ ఐఐటి పూర్వ విద్యార్థులు సౌరభ్ బోత్రా, త్రిషాలాబోత్రా మరియు అన్షుల్ అగర్వాల్ మార్చి 2020 మహారాష్ట్ర నాగపూర్ లో స్థాపించారు. సంస్థ ముఖ్య ఉద్దేశం రోజువారి జీవితంలో మానసిక మరియు శారీరిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం గ్లోబల్ ఇనిషియేటివ్ లో భాగస్వామ్య మవడం ద్వారా సమాజంలో ఐక్యత మరియు సామూహికత పెంపొందుతుంది. ఈ సర్టిఫికేట్ గౌరవం మరియు సాధన యొక్క ప్రతీకగా నిలుస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ ధ్యానం తరగతిలో పాల్గొన్నందుకు ఇది ప్రాముఖ్యతను సూచిస్తుంది. రోజువారీ జీవితంలో మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ధ్యాన ప్రాధాన్యతను ఈ సర్టిఫికేట్ ప్రదర్శిస్తుంది. గ్లోబల్ ఇనిషియేటివ్ లో భాగస్వామ్య మవడం ద్వారా ఐక్యత మరియు సామూహికతకు చిహ్నంగా నిలుస్తుంది, ఇది స్వీకర్తతో పాటు ఇతరులను కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని అను సరించడానికి ప్రేరేపిస్తుంది. అంతే కాకుండా, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా వంటి ఆరోగ్యకరమైన కార్య కలాపాలను కొనసాగించమని ప్రోత్సహిస్తుంది. సమిష్టిగా, ఈ సర్టిఫికేట్ వ్యక్తిగత కృషిని సత్కరించడంతో పాటు, సమతుల్యమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని సాగించేందుకు ఉత్తేజాన్ని అందిస్తుంది. అభినందనలు తెలియజేసిన ఉపాధ్యాయ బృందం షాహినా పర్వీన్ కృష్ణయ్య అమరేందర్ రెడ్డి ఉమాదేవి శశిధర్ స్లీవా రెడ్డి అనసూయ అబ్దుల్ బారి కర్నాకర్ శరణప్ప గోవర్ధన్ శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ కృష్ణ మదన్ మరియు గ్రామస్తులు

# మద్దూర్‌లో సిలిండర్ పేలి ఒకరి మృతి



**- అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిండు ప్రాణాలు బలి**

**- నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్ 22:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో రాత్రి ఒంటిగంట ప్రాంతంలో హెచ్.పీ గ్యాస్ గోధుములో సిలిండర్ పేలిన ఘటనాలో నిండు ప్రాణం బలి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పరిస్థితి ఉంది ఇట్టి ఘటన జరిగిన గోదౌన్ ను జిల్లా సీపీఎం బృందం సందర్శించి నిజానిజాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ వ్యాపార సిలిండర్ లను తెచ్చి వాటి నుండి ఇతర సిలిండర్లు నింపి ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమ అర్జనకు అలవాటు పడ్డ వ్యాపా రుల మీద జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణ లోపం కారణంగానే నిరుద్యోగ అమాయక యువకులు ప్రాణాలు కోల్పో యారని అన్నారు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజ మాన్యం మీద హత్య యత్నం కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలకు అవకాశం ఇచ్చిన సంబంధిత అధికారుల మీద చర్యలు తీసు కోవాలి. సీఎం సొంత నియోజకవర్గం లో ఇలాంటి ఘటన జరగడం పట్ల సీఎం స్పందించాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ వ్యాపారాలు అరికట్టాలని ఘటనలో చనిపోయిన నరేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గాయపడ్డ వారికీ మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ కుమార్ గౌడ్, బాలప్ప, మహాముద్ అలీ హన్మంతు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికంగా మార్మోగిన అయ్యప్ప స్వామీ ఇరుముడి మహా పడిపూజ

(ప్రజాజ్యోతి డిసెంబర్22/తలకొండపల్లి)

కొండ్రిగాని బోడు తండాలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి మహాపడి పూజ ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్వామియే శరణమయ్యప్ప అయ్యప్ప శరణం అంటూ కడ్తాల్ మండలం కొండ్రి గాని బోడు తాండ గ్రామపంచాయతీలో ఆదివారం అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పూజను కేరళకు చెందిన చందన్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇరుముడి మహా పూజకు ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,కడ్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరత్ నాయక్ హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తాండలోని భక్తులందరూ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజలో పాల్గొన్నారు. ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది అనంతరం శబరిమల బయలుదేరే అయ్యప్ప మాల ధరించిన స్వాములకు గంప వెంకటేష్ గుప్తా జరుపుల దశరథ్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్



రెడ్డి,ఉపసర్పంచ్ పాండు నాయక్, బిచ్యా నాయక్, భీమ్లా యాట నర సింహా, ఎల్లమల్ల సత్యం అయ్యప్ప భక్తులు తాండ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులుగా శివ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి

మొయినాబాద్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ గ్రామంలో బిజెపి గ్రామస్థాయి నూతన బూత్ కమిటీ కార్యవర్గమును ఎన్నుకున్నారు. 164 బూత్ కమిటీ అధ్యక్షులుగా రేనట్ల శివ గౌడు,165 బూత్ కమిటీ అధ్యక్షులుగా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి బూత్ కమిటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గడపగడపకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఓటర్లకు వివరించి లబ్ధిదారులకు అందేలా చూడాలని అన్నారు. బూత్ ఇంచార్జ్ సుధీంద్ర మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలను ఓటర్లకు వివరించాలని అన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా చూడాల్సిన బాధ్యత బూత్ అధ్యక్షులది అని అన్నారు. నూతన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ ఇంచార్జ్ చిలుకూరి సుధీంద్ర, బీజేవైఎం ప్రశాంత్, గ్రామ మాజీ ఉపసర్పంచులు శిరీష శివశంకర్,



మాడి మాధవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వద్దే యాదయ్య,మెయిన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, గ్రామస్థాయి బిజెపి కార్యకర్తలు,నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు 2025 జనవరి 25 నుండి28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు, శుక్రవారం చేర్యాల పార్టీ కార్యాలయం లో పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్తిరెడ్డి హాజరై మాట్లాడుతూ, ఈ మహాసభలలో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు కార్మికులు, కర్షకులు,



పేదలు, మహిళలు, ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయకరంగాన్ని దివాలా తీస్తున్నాయని అన్నారు, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారిందని ఆర్థిక అసమానతలు పెరిగిపోతుందని ప్రజలు చెమటోడ్చిన ఈ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చావుకుగా కట్టబెడుతుందని అన్నారు, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఇలా అన్ని వర్గాల ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం, మరియు వాటి సాధన కోసం, ప్రజావ్యతిరేక విధానాల పై పోరాడు తూనే అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు, అందులో బాగంగానే భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రణాళికను సిద్ధం చేసుకోవాడానికే 2025 జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో రాష్ట్ర నాలుగో మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు, జనవరి 25 న ,జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, గొర్రె శ్రీనివాస్,స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, రేపాక కుమార్, మల్కని ఎల్లయ్య, దొండ కాయలు సంపత్,సూర్ణ తిరుపతి, ఎండి కరీం, శాఖ కార్యదర్శులు దండ్ల రమేష్, బొడిగం చంద్రరెడ్డి, గోగురు చంద్రకళ,గుండ్ర రవీందర్,మర్యాల సత్తయ్య,ఎండి ఏజాస్, పొన్నమైన సిద్దులు,తాడురి నర్సింలు,శెనిగరం కిష్టయ్య పాల్గొన్నారు.

# షీరోస్ 'ధీర వనితలు-స్ఫూర్తి కాంతులు' పుస్తకం ఆవిష్కరణ



ముషీరాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :

షీరోస్ 'ధీర వనితలు-స్ఫూర్తి కాంతులు' పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం హిమాయత్ నగర్ లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో ఘనంగా జరిగింది. ప్రాజెక్టు ఏబీసీడీలో భాగంగా పదేళ్ల పాటు కృషి చేసి షీరోస్ పేరుతో భారత దేశంలో వివిధ రంగాలలో పని చేసిన మహిళలను పరిచయం చేస్తూ వెలువరించిన ఇంగ్లీష్ పుస్తకాన్ని 'షీరోస్' పేరుతో 256 మంది 'ధీర వనితలు-స్ఫూర్తి కాంతులు' పేరుతో తెలుగు లోకి అనువదించి పిల్లలకు చేరువ చేయాలనే లక్ష్యంతో పుస్తకం తీసుకు వచ్చాం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయితలు, డాక్టర్ జాస్తి శివరామకృష్ణ, అయ్యాల సోమయాజుల అహల, ఇంగ్లీష్ నుండీ తెలుగులోకి అనువాదకులు వంగపల్లి పద్మ, దుంద్రపెల్లి బాబు, పందిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రామాంజనేయ యువజన సంఘం మరియు శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యం



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం మరియు శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యంలో, తేదీ 23-12-2024, సోమవారం రోజున,ఉదయం 9:45 నిమిషాలకు శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ మరియు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కెపి విశాల్ గౌడ్ విచ్చేయమని ఆహ్వానించిన శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వ్యవస్థాపక అధ్యక్షులు,శ్రీ వేణుగోపాలస్వామి ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధు సూదనా చార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజా చార్యులు.

# కాలనీ వాసులతో కలిసి రోడ్డు పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఇందిరా నగర్ కాలనీ వాసులతో కలిసి రోడ్డు పరిశీలించి...త్వరలోనేఈ రోడ్డు కు తగిన పునరుద్ధరణ చర్యలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనివాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## చేవెళ్లలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):

చేవెళ్ల పట్టణం రంగారెడ్డి కాలనీలో కర్మెల్ ప్రార్థన మందిరంలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్, చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి,చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వారు ప్రభువుని ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, బురన్ సురేష్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పాస్టర్ స్టీఫెన్, సంఘ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ కి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



చేర్యాల ప్రజాజ్యోతి :

చుంచనకోట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి అనారోగ్యం తో మృతి చెందారు విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



చేర్యాల ప్రజాజ్యోతి :

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు జనగామ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచించారు. ఆదివారం చేర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా దాసరి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా మంచాల చిరంజీవులు నియమించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజే మల్లేశం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి(కాకా) 10వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

హుస్నాబాద్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, కూడు గూడు నీడ కోసం బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం అదేవిధంగా పింఛన్ వ్యవస్థను తీసుకొచ్చిన కార్మిక పక్షపాతిగా పేరు గడించిన ఉద్యమకారుడని అహర్నిశలు శ్రామికుల కోసం పరితపించిన మానవతావాది అని కొనియాడారు. హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు అధ్యక్షతన నిర్వహించగా ఆయన మాట్లాడుతూ కాకా ఆశయాన్ని ముందుకు నడిపించడం కోసం వారి వారసులుగా వారి కుమారులు వారి మనవడు నేడు అదే తరహాలో ముందుకు వెళుతున్నారన్నారు. భావితరాలకు వారి యొక్క ఆలోచన విధానాలు పేద ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్ మాట్లాడుతూ దళితుల కుటుంబంలో పుట్టిన కాకా వెంకట స్వామి పేద బడుగు బలహీన వర్గాల కోసం పేదలు అభివృద్ధి చెందాలని అనునిత్యం తపన పడిన వ్యక్తిగా రాజకీయంగా హోర్దికంగా పేద ప్రజలు ఎదగాలని వారికి సేవ చేయాలని నిస్వార్థంతో పనిచేసిన కార్మిక పక్షపాతి కాకా వెంకటస్వామి అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నరాజు సభా కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరిస్తూ కాక వెంకట స్వామి కుటుంబం తొలిదశ తెలంగాణ ఉద్యమం మలి దశ ఉద్యమంలో వారి పాత్ర కీలకమైనటు వంటిది జై తెలంగాణ అన్న వ్యక్తిగా చరిత్ర పుటలలో ఎక్కిన తెలంగాణ



రాష్ట్ర స్వప్నికుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండి హసన్, కౌన్సిలర్ భుక్య సరోజన, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లావుడియా బిఖ్య నాయక్, పోతుగంటి బాలయ్య, 2వ వార్డ్ కాంటెస్ట్ అభ్యర్థి బూరుగు కృష్ణ స్వామి, పున్న సంపత్, లావుడియా కైలు నాయక్, మాజీ సర్పంచ్ పోలు సంపత్, సంఘ కుమార్, సావుల వెంకటస్వామి, రమేష్, మధు, సాంబరాజు, చిరంజీవి, కొడముంజ మహేందర్, సావుల వెంకట్, మార్క అనిల్ గౌడ్, మహిళ నాయకురాలు గడిపే రమాదేవి, నాయిని రజిత, బోయిని కమల, వేల్పుల సంపత్, పూదరి శ్రీనివాస్ గౌడ్, కాశ వేణి రమేష్, తల్లం విక్రం, జెల్ల రమేష్, దండి కొమురయ్య, బత్తుల రవి, గడిపే బాలు, రాజయ్య, రమేష్, బత్తుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు

కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 22

కొడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు.ఆలయ ప్రాంగణ o లో తమ కోరికలు నెరవేరాలని మహిళ భక్తులు ముడుపులు



కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- వీరన్నపేటలో సీపీఐ సభ్యత నమోదు పునరుద్ధరణ

చేర్యాల (ప్రజాజ్యోతి):

ఈ నెల 26న న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామ, మండల కేంద్రాల్లో అరుణ పతాకాలను ఎగురవేయాలని, ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య సాధనలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఈ ఆవిర్భావ వారోత్సవాల్లో సీపీఐ పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,




పొన్నబోయిన మహేందర్, సిద్దిరాం భద్రయ్య, చిగుల్ల నరేష్, జూకంటి చంద్రం, చిగుళ్ల నాగరాజు, దండబోయిన కనకయ్య, బింగి లింగం, పోతుగంటి భరత్ కుమార్, పోకల కనకయ్య, మేక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్**

**రాయపోల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

గత పదమూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్ మరియు రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకయ్య సమ్మె చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని వారు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, వెనుకబడిన వర్గాల ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలనే ఆశయంతో 2004 లో దేశ వ్యాప్తంగా 4962, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను నడుపుతున్నారు. లక్షా ఇరవై ఐదు వేల మంది విద్యార్థినీలు చదువుతుండగా, సుమారు 20 వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ కేజీబీవీలలో స్పెషల్ అధికారి, సీఆర్టీ, వీజెసిఆర్టీ, పీఈటీ, అకౌంటెంట్, ఎఎన్ ఎం, కంప్యూటర్ ఇన్స్ ట్రక్టర్, 20 ఏండ్లుగా కనీస వేతనం లేకుండా కాంట్రాక్ట్ పద్ధతిన పనిజేస్తున్నారు. అదే విధంగా సమగ్ర శిక్షలో మండల యం.ఐ. ఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, జిల్లా స్థాయిలో ఏపీవో, సిస్టం అనాలిస్ట్, టెక్నీకల్ పర్సన్, అటెండర్, డివిజన్ స్థాయిలో డీ ఎల్ ఎం టి లు ఫిక్సడ్ వేతనంపై పనిచేస్తున్నారు. వీరికి సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీమ్ కోర్ట్ తీర్పును అమలు చేయకుండా. చాలీ చాలని జీతంతో జీవితాలు వెళ్లదిస్తున్నారు. మొదటి ప్రభుత్వంలో పే రివిజన్ కమిషన్ సిఫార్సులు మేరకు చెల్లించడం లేదు. ఉద్యోగ భద్రత లేదు, ఆరోగ్య కార్డులు అమలు లేదు. సెలవులు వినియోగించుకోవాలన్నా ఎన్నో ఆంక్షలు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని ఇతర రాష్ట్రాలలో క్రమబద్ధీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సేవలను క్రమబద్ధీకరించాలని ఉద్యమలు



జరుగుతున్నప్పటికీ కూడా పాలకులు పట్టించుకోవడం లేదు, పలు డిమాండ్ల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఈ పోరాటాన్ని టిపిటిఎఫ్ గుర్తించి, వారికి మద్దతుగా నిలుస్తుంది. విద్యారంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, బోధన సిబ్బందిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, వేతన స్కేలును అమలు చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యా శాఖలో విలీనం చేయాలి. 20 లక్షల ఉద్యోగ విరమణ బెనిఫిట్ ఇవ్వాలి. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15. లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రతి ఉద్యోగికి 10 లక్షల జీవిత భీమా చెల్లించాలి. 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. కెజిబివి స్పెషల్ అధికారులకు మోడల్ స్కూల్ నిర్వహణ బాధ్యతలను తొలగించాలి.27 రోజులు సాధారణ సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు, హిస్టరెక్టమీ సెలవులు ఇవ్వాలి. అందరికి ఆరోగ్య కార్డుకు ఆమెకు వేయాలి. ప్రతి సంవత్సరం రెన్యూవల్ పద్ధతిని తొలగించాలని కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై కార్డెన్ సెర్చ్ ఏఎస్పి రాములు







**- జడ్చర్ల పాత బజార్ లో గార్డెన్ సెర్చ్**

**- పత్రాలు సరిగా లేని 33 ద్విచక్రవాహనాలు ఒక ఆటో ఒక కారు స్వాధీనం**

**- అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి**

**జడ్చర్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

శాంతిభద్రతల పరిరక్షణ కే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలు ప్రజల అపోహలకోకుండా వాస్తవాలను పోలీసులకు తెలియజేయాలని ఏఎస్పీ రాములు అన్నారు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని పాత బజార్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు ఇందులో ఏఎస్పి రాములతో పాటు డిఎస్పి రమణారెడ్డి నలుగురు సిఐలు 20 మంది ఎస్సైలు మొత్తం 100 మంది పోలీస్ సిబ్బందితో విధుల్లో తిరిగి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు కాలనీవాసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రతి వ్యక్తికి సంబంధించిన ఆధార్ కార్డు ఇతర గుర్తింపు కార్డులను పరిశీలించారు ఇందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకొని సైబర్ నేరాల పట్ల కాలనీవాసులకు అవగాహన కల్పించారు పోలీసులు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలోని ఇంటి యజమానుల వాహనాలకు చెందిన అనుమతి పత్రాలను పరిశీలించార . ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఓ కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరోవైపు యువత పెడదారిన పడకుండా గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ యాప్ లకు ఆకర్షితులై యువత మరింత పెడదారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు. కొత్తగా ఇళ్లలో అద్దెకు వచ్చేవారి పూర్తి ఆధారాలను తీసుకున్న తర్వాతే వారికి ఇళ్లను అద్దెకు ఇవ్వాలని కాలనీవాసులకు సూచించారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 కు సమాచారం అందించాలని కాలనీలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చేపడితే వారి సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి రూరల్ సీఐ నాగార్జున గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాటు పరిశీలించిన కలెక్టర్



**కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్22**

ఈ నెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికి లో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి గౌరవ ఉపరాష్ట్రపతి హాజరు కానున్నారని పర్యటన కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఉప రాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయం పై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతరని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 21**

వ్యక్తి అదృశ్యమైన సంఘటన దొంతి గ్రామంలో చోటుచేసుకుంది, ఎస్సై మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం శివంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన మునిగే దినేష్ రెడ్డి (25) కొంఢ్లకోయ లో ప్రైవేట్ కంపెనీలో పనిచేసేవాడు అని, తేదీ 19 నాడు ఉదయం 9:30 గంటలకు తన బైక్ పై కంపెనీకి వెళుతున్నాను అని ఇంట్లో నుంచి వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి రాలేదు అని, చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ తెలియలేదని, అతని తండ్రి మునిగే తిరుపతిరెడ్డి దరఖాస్తు ఇచ్చారు అని తెలిపారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై మధుకర్ అన్నారు,

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వంజరి లక్ష్మణ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 21**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వంజారి గౌరి శంకర్ కుమారుడు వంజరి లక్ష్మణ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని అమరావతిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి నీ కలుసుకోవడ సంతోషంగా ఉందని తెలిపారు,

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- ముఖ్య అతిథులుగా జేపీ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ జ్యోతి పండాల్**



జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు మరియు వారి కుమార్తె ఝాన్సీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ జ్యోతి పండాల్ చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ జ్యోతి పండాల్ హాజరై లోక రక్షకుడు ఏసుప్రభువు పుట్టినరోజు వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో నాయకులు అప్సర్ దిల్దార్, అంజలి, ఝాన్సీ, ప్రవీణ్ కుమార్, ప్రజ్వల్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సీఎం కప్ 2024 ఆటల పోటీల్లో పోటీ చేసిన - ఝరాసంగం మోడల్ కళాశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఇస్మాయిల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి కరాటే పోటీలలో అదే కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న స్నేహ రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తేనావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థి రాణించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రారంభమైన బంగారమ్మ జాతర

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 22



ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బంగారమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైన, శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో గల బంగారమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, పులిమామిడి నవీన్ గుప్త,పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూర్ రమేష్, జంగం వెంకటేష్, సర్పంచ్ శంకర్ ముదిరాజ్, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ తిరుపతి రాథోడ్, కొడకంచి ఆంజనేయులు గౌడ్, తిమ్మాపూర్ గ్రామ ప్రెసిడెంట్ కుమార్, నరసింహులు, స్వామి, రమేష్,ప్రవీణ్, కృష్ణ,ప్రభులింగం గౌడ్,ఈసారపు రాజు గౌడ్,నాగేష్, ఆంజనేయులు,మహేష్,తదితరులు తిమ్మాపూర్ గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారుస్తాం

**- రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం అతిగా మారుస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి సందర్శించి ఉమామహేశ్వర క్షేత్రం వద్ద ప్రత్యేక పూజలు గావించిన రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి. అనంతరం పర్యాటక శాఖ చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది వాటిని టూరిజం హబ్ గా మారుస్తూ నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమవంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి



జూపల్లి కృష్ణారావు తో కలిసి నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికై ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ,ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ , ఉమామహేశ్వర క్షేత్రం ఈవో శ్రీనివాసరావు దేవస్థానం పాలకమండల సభ్యులు , అర్చకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ - టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి) :

దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముకురాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి దేవాలయం నిర్మాణానికి వంద బస్తాల సిమెంట్, లక్ష రూపాయల చెక్కు ను దేవాలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడంతో పాటు నియోజకవర్గం లోని పేద ప్రజల అభ్యున్నతికై ఐక్యత ఫౌండేషన్ ముందు ఉంటుందని తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయం నిర్మాణానికి అడిగిన వెంటనే సహకారం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్



నాయకులు ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీస బాలరాజు, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీను, శరత్, కురుమయ్య, సైదులు, వెంకటయ్య, లాలయ్య, నరసింహాలతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలలో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం లోని (పటేల్, పివిఆర్, మాడిగి, ఝరసంఘం, ముంగి చౌరస్తా) పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు గారు, గౌరవ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీ శివకుమార్ గారులి మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మొగుడం పల్లి మాజి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ న్యాల్కల్ మాజి మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, ఝరసంఘం



మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచులు, మాజి ఎంపిటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు

రాయపోల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి



రాయపోల్ మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి స్వగ్రామమైన తిమ్మక్కపల్లిలో ఆదివారం జరిగిన నూతన గృహప్రవేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్. బూరుగుపల్లి ప్రతాపరెడ్డి. మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్. దుబ్బాక బిఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తిక. మనోహర్ రావు. పంగ మల్లేశం. తోట కమలాకర్ రెడ్డి. రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి. ఇప్ప దయాకర్ . మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. మండల కోఆప్షన్ మాజీ సభ్యులు పర్వేజ్. ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి. సీనియర్ నాయకులు దార సత్యనారాయణ. స్టీవెన్ రెడ్డి. నర్ర రాజేందర్. మంజూర్. గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ణంపల్లి రాజిరెడ్డి. వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాలు శరీర దారుడ్యం పెంచుతుంది

**-చిన్నారుల క్రీడా ప్రదర్శన అద్భుతం**
**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :

తాండూర్ పట్టణం కన్య పారశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఎస్ ఆర్ వై తైక్వాండో ( కరేట్) క్రీడా పోటీలను జిల్లా కో శాదికారి డి రవి నేత్రత్వంలో ఆదివారం జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడా పోటీల ను తిలకించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి అభినంది ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలోకూడా రాణించాలన్నారు. క్రీడాలు శరీర దారుణం పెంచడంతో పాటు మానసి కోల్లాసాన్ని పెంచుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, దార సింగ్, ప్రభాకర్ గౌడ్, అభిబ్ లాల స్థానిక ఉపాధ్యాయులు క్రీడాకారులు ఉన్నారు.

# సహోదర ప్రేమ కలిగి జీవించాలి

**- పరమత సహనం గొప్పది బ్రదర్ యిర్మీయా**
**- పీబిసి సభ్యుల సహకారంతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.**

జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం జహీరాబాద్ పట్టణంలో గల భరత్ నగర్ తమ్ముడ్ పల్లి పిబిసి కాలనీలో క్రిస్మస్ సందర్భంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు కాలని అధ్యక్షులు యిర్మీయా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు బహు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ ప్రదీప్ కుమార్ యేసు అడుగుజాడలు మినిస్ట్రీస్ కర్నూల్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అదేవిధంగా యిర్మీయా ఆధ్వర్యంలో భారత్ నగర్ కాలనీ లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ కలయికలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుకున్నారు. పీబిసి కాలానిలో జరిగిన వేడుకలలో ఇండిపెండెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, పాస్టర్లు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ క్రిస్మస్ శుభములు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకుడు కన్వీనర్ బ్రదర్ యిర్మీయా మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇది ఎఒక్కరితో జరిగే పనికాదు ఎవరి ఘనత కాదు, దేవుడే కార్యాన్ని ఇంత ఘనంగా నిర్వహించాడు సమస్త ఘనతమహిమ దేవుడికే చెల్లెలు గాక! మానవుల మంతా ఒకరి పట్ల ఒకరు ప్రేమ, కనికరం జాలి, కరుణ, దయ, కలిగి ముఖ్యంగా పరమత సహనం కలిగి సహోదర భావంతో జీవించాలన్నారు. భారత్ నగర్ లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు జలాలుద్దీన్, ఖదీర్ వీరి సమక్షంలో క్రిస్మస్ వేడుక జరుపు కోవడం సంతోష కరమని హిందూ ముస్లిం క్రైస్తవుల కలయికలో క్రిస్మస్ వేడుక శుభ పరిణామమని అన్నారు.. ఇంత ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించు కోవడానికి సహకరించిన పీబిసి సభ్యులకు, ఆహ్వాన్ని అందుకుని కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లకు, విశ్వాసులకు, భక్తులకు, బంధు మిత్రులకు, రాజకీయ నాయకులకు, దళిత సామాజిక



నాయకులకు లందరికి హృదయ పూర్వక వందనాలు తెలియజేసస్తున్నా నని అన్నారు. ముఖ్యంగా పీబిసి సభ్యులు నవీన్ కుమార్, రాజు బీదర్, దుర్గయ్య, డేవిడ్, డేనియల్, సునీల్,సందీప్, నర్సింలు మేస్త్రి, యం. నర్సింలు,గోపాల్,సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపు తున్నానని అన్నారు..ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ పాస్టర్స్ ఫెలో షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, పాస్టర్లు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజి మెన్, రెవరెండ్ ప్రసన్న కుమార్, పాస్టర్ రవీంద్ర పాల్, పాస్టర్ సామ్యూల్, పాస్టర్ డేవిడ్, పాస్టర్ ఏఫ్రయిమ్ , పాస్టర్ సురేందర్, పాస్టర్ అమోస్, పాస్టర్ మేషేక్, పాస్టర్ ప్రశాంత్ బోడగామ, పాస్టర్ సుకుమార్ లిటిల్, స్థానిక నాయకులు జలాలుద్దీన్, మొహమ్మద్ ఖదీర్ ఆహ్మద్, వంశీ, ఇశ్రాయేలు బాబీ,మున్నా,నాతాన్, జయరాజ్, రాంచందర్, న్యాయవాదులు అనూష, చిరంజీవి, దళితనాయకులు వేణు, రాజీవ్, సురేష్ పీడీఎస్ యు, అబ్రాహాం, తమ్మలి రాజు, నవీన్ సర్పంచ్, మోహన్ మునగాల, జహీర్, జమీర్, అలాఉద్దీన్, శంకరయ్య, నరేష్ ఎలక్ట్రిక్, రాజు సౌండ్, రత్నం దీక్ష సాక్షి దినపత్రిక ఎడిటర్, రిపోర్టర్ రాజేందర్, మహేష్, శ్రీనివాస్, సునీల్, తాడ్మలి రాహుల్ కుమార్, డాక్టర్ సుమన్ ప్రవీణ్, ఉదయ్ , రఘు వరన్, గుడు పల్లి శ్రీకాంత్,జీవన్, ధనరాజ్ , క్రైస్తవ విశ్వాసులు భక్తులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతర (సట్టి) ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు

**- జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్**

జహీరాబాద్, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మండల హుగ్గెల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి (సట్టి) జాతర మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ స్వామి, అమ్మవార్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంత సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షులు రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్, కాంగ్రెస్ నాయకులు ఉగ్గెల్లి రాములు, ఎఎంసి డైరెక్టర్లు కిషన్ రాథోడ్, వంశీ రాజ్, మొయిజ్, గౌస్ భాయ్ భాయ్, సంపత్ కుమార్, సోహేల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కబడ్డీ జట్టుకు జిల్లా విద్యార్థిని ఎంపిక



నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా జూనియర్ మహిళా కబడ్డి జట్టుకు జిల్లా విద్యార్థిని వి. సంతోష ఎంపిక పట్ల విశ్వశాంతి హై స్కూల్ చార కొండ కరస్పాండెంట్ వల్లభనేని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. కల్వకుర్తి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికలో చరకొండలో 10వ, తరగతి చదువుతున్న వి. సంతోష ఎన్నిక అయ్యిందని ఈ నెల 23 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించిన ఉపేందర్ రెడ్డి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

గత శుక్రవారం నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగి రెడ్డి మరణించడంతో ఆదివారం ఖమ్మం జిల్లా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నేరెళ్లపల్లి గ్రామంలో మర్రి జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లి జంగిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించారు.

## బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న బి జె.పి. నాయకులు

కృష్ణ మండల్ ప్రతినిధి డిసెంబర్22



ప్రజాజ్యోతి పరిధిలోని కుసుమర్తి, ఐనపూర్, ఖాన్ దొడ్డి గ్రామల్లో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్ష, జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో బూత్ కమిటీ లు వేయడం జరిగింది. కుసుమర్తి అధ్యక్షులు గా పార్వత్ రెడ్డి, సెక్రటరీ గా నాగరాజ్, అయినపూర్ అధ్యక్షుడు గా ఉప్పరి నర్సింహా, సెక్రటరీ గా మంజు స్వామీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రతి కార్యకర్త కలిసికట్టుగా బూత్ స్థాయిలో పనిచేసే పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందాలని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వాన్ని కొనియాడారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు జి బస్వరాజ్, అర్ శరణు, జెర్మాల్ నాగప్ప, మాద్రేప్ప, శంకరయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం క్లాస్మేట్ క్లబ్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పరిశీలకులు గా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య వ్యవహరించారు. ఈ ఎన్నికలో 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట్లు ఆయన తెలిపారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా కే.పీ. ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా సి. రమణ, కోశాధికారిగా గాడి సురేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సామాజిక అభివృద్ధికి క్లాస్మేట్లకు కు తోడ్పాటు కావాలని వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని జిల్లా వైద్య శాఖ అటెండర్ మృతి

నాగర్ కర్నూల్,డిసెంబర్ 22 ప్రజా జ్యోతి



ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండలం ఎట్టిదర్ పల్లి గ్రామానికి చెందిన ముత్యాలు(55)జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు . ఈ క్రమంలో భార్య చేసిన అప్పు తీర్చమని అతనిపై ఒత్తిడి తేవడంతో అవమానం తట్టుకోలేక ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :

మండల పరిధిలోని దిర్సంపల్లి తాండా గ్రామ పంచాయతీలోని బుద్యా తాండలో రూక్కి బాయి అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు మాతృభూమి సేవాసంస్థ చైర్మన్ పాత్లావత్ గట్ట్యా నాయక్ తను అందు బాటు లో లేక తన టీం తో ఆంత్యక్రియలకు 3000 ఆర్థిక సాయం అందివడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మరియు బహుజన్ ముక్తి పార్టీ దోమ మండల అధ్యక్షులు రవిందర్ నాయక్ తాండ నాయకులు దేవుసింగ్ నాయక్,అంజి నాయక్,రూప్లా ముడ్ రవిందర్ నాయక్, సూర నాయక్,శంకర్ నాయక్,ఏ. రవి నాయక్,విఠల్ నాయక్,పాండు నాయక్, రాజు నాయక్,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజకవర్గం కు నీళ్లు ఇచ్చిన తర్వాతే

- హైదరాబాద్ కు నీళ్లు తీసుకెళ్లాలి
- గుంట ఎండినా సహించేది లేదు
- రైతులపై సోయి లేని ప్రభుత్వం
- మల్లన్న సాగర్ లో నీళ్ళున్నా వినియోగించుకోలేని స్థితిలో సర్కార్
- కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందివ్వాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



రాయపోల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:

మల్లన్న సాగర్ లో పుష్కలంగా నీళ్ళున్నా, రైతులకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు..రాయపోల్ మండలంలోని తిమ్మక్క పల్లి లో ఆయన విలేఖరులతో మాట్లాడారు కెసిఆర్ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వరకు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.దుబ్బాక నియోజకవర్గంలోని మల్లన్న సాగర్ జల బాండాగారంగా ఉందన్నారు.ఎమ్మెల్యే గా గెలువగానే ఏడాది క్రితం నుండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ల నుండి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా పిల్ల కాలువలు పూర్తి చేయాలని ప్రభుత్వం ను కోరడం జరిగిందన్నారుఎన్ని సార్ల విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో కాలువల నిర్మాణం పక్కన పెట్టి హైదరాబాద్ కు నీళ్లు తీసుకోవడానికి పనులు చేపడుతున్నారని, వీరికి రైతుల మీద ఏ పాటి ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు.ఈ ఏడు వర్షాభావ పరిస్థితి ఏర్పడటం తో యాసంగి సాగు ప్రశ్నర్థకంగా మారిందన్నారు. యాసంగి కి కాలువలు నిర్మించి సాగునీళ్లు విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండి పోవడం ఖాయమన్నారు.ఒక్క గుంట పొలం ఎండినా అది ప్రభుత్వ వైఫల్యం అవుతుందని, ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో గతంలో నిర్మించిన కాలువలు పిచ్చి గడ్డి, మొక్కలతో, పూడికతో నిండిపోయిందని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.దుబ్బాక నియోజకవర్గం లో కాలువలు పూర్తి చేసి చెరువు, కుంటలకు, పంట పొలాలకు సాగునీరు విడుదల చేయలేని పక్షం లో హైదరాబాద్ కు మల్లన్న సాగర్ నుండి తరలించే నీటిని వేలాది మంది రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.. ఇప్పటికే రుణమాఫీ 50% మాత్రమే అయిందని, 100% మాఫీ చేయాలని ఆయన కోరారు.రైతు భరోసా సైతం వానాకాలం, యాసంగి రెండు పంటలయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాజకీయాలు పక్కన పెట్టి, రైతుల హితమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు భోంపల్లి మనోహర రావు, రాయపోల్, తొగుట మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, జీడిపల్లి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి నాయకులు హన్మాండ్ల కాడి రాజిరెడ్డి, కర్ణంపల్లి రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్ రామచంద్రం గౌడ్ ఇప్ప ప్రభాకర్ తదితరులు ఉన్నారు..

# అంబేడ్కర్ భరోసా...అమిత్ షా ఛిఛోరా..

- అంబేద్కర్ ను అవమానించిన అమీత్ షా ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలి ...
- అమీత్ షా పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుతో పాటు రాజద్రోహం కేసు నమోదు చేయాలి..
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



రాయపోల్ డిసెంబర్ 22ప్రజా జ్యోతి

రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమీత్ షా రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యంగ్యంగా మాట్లాడిన అమీత్ షా ను మోడి కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని ఆదివారం నాడు అనంతరావుపల్లి చౌరస్తా లో అమీత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనగారిన వర్గాలకు అంబేద్కర్ ఒక భరోసా.. అమీత్ షా ఒక ఛిచోరా అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ నిండు సభలో అంబేద్కర్ గురించి ప్రస్తావిస్తూ అంబేద్కర్, అంబేద్కర్ అనడం ప్యాషనైపోయింది దానికి బదులు దైవనామ స్మరణచేస్తే ఏడు జన్మలదాకా స్వర్గమన్నదక్కుతుందని అంబేద్కర్ పట్ల బిజెపి, ఆరెస్సెస్ బావజాలన్ని బయటపెట్టరన్నారు. కడుపు నిండిన వారికి స్వర్గలోక ద్వారాల వైపు చూపుండవచ్చు. కానీ కులం, మతం, జెండర్, అంటరానితనం, అసమానతలతో అనునిత్యం వివక్షత ఎదుర్కొంటున్న సబ్బండ వర్గాల అన్నం గిన్నె అంబేద్కర్ అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కొసం పాటుపడిన అంబేద్కర్ ని విస్వాసాలమిద అదారపడిన దైవనామంతో పొల్చి తక్కువ చేయడం దారుణ మన్నారు.ఏడు జన్మల్లో మేము భగవంతుడి నామజపం చేస్తే స్వర్గం వస్తుందో లేదో మాకు తెలియదు కాని ఈ జన్మలో అంబేద్కర్ నామం జపిస్తే మాత్రం మాకు రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం, గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది అన్నారు. అమీత్ షా బహిరంగ క్షమాపన చెప్పెవరకు దేశమంత అగ్గేమండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత యూత్ నాయకులు కొప్పు రవి,దాసరి రాజు,దాసరి రజినీకాంత్,దావనమైన మల్లేశం,దాసరి కపిల్ ,పెర్క శ్రీకాంత్ మంకిడి రజినీకాంత్,గద్దరాజు,సిద్దం బాను,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ పై నుండి కింద పడి వృద్ధురాలు మృతి

పరిగి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):

పరిగి మండలంలోని రంగాపూర్ గ్రామం లో వున్న తన అక్కను చూడడానికి వచ్చిన వృద్ధురాలు ఆకస్మికముగా కింది పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. చెన్ గోముల్ గ్రామానికి చెందిన సామగోళ్ళ మణెమ్మ (76) ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు తన అక్క చంద్రమ్మ ను చూడడానికి పరిగి మండలంలోని రంగాపూర్ గ్రామం కి వెళ్ళింది. శనివారం 21 న ఉదయం 8 గంటలకు తన అక్క చంద్రమ్మ ఇంటి ముందు కుర్చీలో కూర్చున్న ఆమె కింద పడగా వెంటనే వికారాబాద్ జిల్లా హాస్పిటల్ చేర్పించారు అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి పంపించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 2.30 గంటలకు సామగోళ్ళ మణెమ్మ చనిపోయింది. మృతురాలి మనుమడు సామగోళ్ళ విష్ణు ఫిర్యాదు పై కేసు నమోదు చేయబడినది అని చెన్ గోముల్ ఎస్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- రాయపోల్ ఇంచార్జ్ ఎస్సై మహిపాల్ రెడ్డి**

**రాయపోల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

యువత గంజాయి మత్తు పదార్థాల దూరంగా ఉండాలని రాయపోల్ ఇన్చార్జ్ ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రాయపోల్ లో కిరాణ షాప్ లలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడకుండా పిల్లల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. నిషేధిత మత్తు పదార్థాలను యువత ఎక్కడైనా వాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు కలిసిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్న అక్రమంగా రవాణా చేసిన, వాటిని విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాయపోల్ మండల కేంద్రంలోని సూపర్ మార్కెట్ టీ టైం బేకరీ



కిరాణా షాపుల్లో తనిఖీలను నిర్మించారు గుట్కా, అంబర్ ప్యాకెట్స్, మత్తు పదార్థాలను అమ్మ వద్దని షాపు యాజమాన్యం కు ఎస్సై మహిపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవయ్య హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి కానిస్టేబుల్ స్వామినార్కోటిక్ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# కోహెడ అంబేద్కర్ చౌరస్తా వద్ద అమిత్ షా వ్యాఖ్యలపై త్రీవ నిరసన

**- అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**కోహెడ డిసెంబర్.22(ప్రజా జ్యోతి)**

కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సెంట్రల్ హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలపై హుస్నాబాద్ నియోజకవర్గ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతకింది శంకర్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జలతో నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని, అలాగే ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ని మంత్రి పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేస్తున్నాము అని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడడం, రాజ్యాంగ నిర్మాతల గౌరవాన్ని నిలబెట్టడం కోసం ఇలాంటి సంఘటనలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బస్వరాజు శంకర్, వేల్పుల వెంకటస్వామి,బందెల



బాలకిషన్, చిగిరి కొమురయ్య, కర్ర రవీందర్, మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముంజ తిరుపతి, పున్నం సత్యం, తిమ్మపురం సంపత్, మార్కెట్ డైరెక్టర్ అంకూస్, అంబేద్కర్ సంఘం నాయకులు రాగుల శ్రీనివాస్, షరీఫ్, జయకృష్ణ, రాజమౌళి, మంద దయాకర్, అలాగే యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బీణవేణి రాకేష్, మంద శ్రీనాథ్ మహర్షి, మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల సుభాష్, కోహెడ గ్రామశాఖ అధ్యక్షుడు కన్నే రాజ శేఖర్ తదితరులు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# చక్రం పల్లి లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

దేశభక్తి దైవ భక్తి గ్రామీణ ప్రాంత ప్రజలకు కలిగి ఉండాలని మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ అన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో దేశభక్తి దైవభక్తి కలిగి ఉండాలని ఆయన అన్నారు గ్రామాలలో మల్లికార్జున స్వామి ఉత్సవాలు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు గ్రామాలలో ప్రజలు కలసి మెలసి ఉండాలని అన్నారు దేవాలయాలకు ఉత్సవాలు చేయడంతో పాడిపంటలు అమోఘంగా పొందుతాయని స్వామి వారి ఆశీస్సులు మన గ్రామ ప్రజలపై ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు బాల్రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం మండల కాంగ్రెస్ నాయకులు



మోమిన్ పేట మండలం చక్రంపల్లిలో శ్రీ బ్రమ రాంబ మల్లికార్జున స్వామి వారి జాతరలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ అదే విధంగా ఈ కార్యక్రమంలో చక్రం పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రెడ్డి అన్న మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరన్న గారు మండల నాయకులు సురేందర్ అన్న మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంట్ వెంకటేశం జనార్ధన్ మండల కాంగ్రెస్ నాయకులు చక్రం పల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# అయ్యప్ప స్వామి పడి పూజ



**మోమిన్ పెట్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి )**

మోమిన్ పెట్ మండల పరిధిలోని రాళ్లగుడిపల్లి గ్రామంలో ఆదివారంఅయ్యప్ప మహ పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎం సావిత్రమ్మ రాములు గౌడ్ కుమారుడుయువ నాయకుడు బాలకృష్ణ గౌడ్ కన్నె స్వామి స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. గణపతి. కుమారస్వామి.శ్రీ అయ్యప్ప స్వామిలకు అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు. గంధపు ష్పాభిషేకరం నిర్వచ్చారు. సుధాకర్ గురుస్వామి.శంకు గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రాళ్ల గూడు పల్లి లో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి. సుధాకర్. శంకర్.లడ్డు. రాంరెడ్డి. రవి.గురు స్వాములు. ఆశీ రెడ్డి.సంతోష్. మహేందర్. ప్రసాద్.రాజు. గణపతి. విఠల్.పెద్దసంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి లక్ష విరాళం

**- మనవడి పుట్టినరోజున విరాళం అందజేసిన కావడి నరసింహారెడ్డి**



**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయానికి మనుమడి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యురాలు కావడి యాదమ్మ నరసింహారెడ్డి లక్ష రూపాయల విరాళం దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆశీస్సులు వారి కుటుంబం పై ఉండాలన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావడి బుచ్చిరెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి దంపతులు, చేవెళ్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గుత్తి మల్లేష్, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయ లక్ష్మి రమణారెడ్డి తల్లి రాములమ్మ దశదినకర్మ కార్యక్రమం వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. రాములమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మార్పలీ కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ రాములు, మాల్గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి )

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన డైరీని, బేతేలు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కె. సందీప్ కుమార్, రవి, ఎలీషా, కోటేశ్వరరావు, వర్మ, శ్రీనివాస్, హెచ్ఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొంపల్లి సత్యనారాయణ, అడ్వైజర్ ఆకుల ప్రభాకర్ గుప్తా, సెక్రెటరీ గజ్జి ఉపేందర్, వారి మిత్ర బృందం బాలస్వామి గౌడ్, బ్రహ్మం చారి, రాచకొండ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్ కాలనీ రోడ్డులో ప్రయాణికుల అవస్థలు

**- నత్త నడకతో పోటీ పడుతున్న మరమ్మత్తు పనులు**

**- వాహనదారులు బాటసారుల అవస్థలు**



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 22( ప్రజా జ్యోతి )

హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సూర్య నగర్ కాలనీ కమాన్ నుండి నారాయణ విద్యాసంస్థ మీదుగా సూర్య నగర్ కాలనీలోకి వెళ్లే దారిలో ఇటీవల డ్రైనేజ్ పైపులైన్లు వేసేందుకు రోడ్డుకు ఒకవైపున గుంతలు త్రవ్వి ఆ మట్టిని కొంతవరకు పూడ్చగా మరికొంత దూరం నుండి మట్టి కుప్పలను రోడ్డు మధ్యలో పోయడంతో ఈ మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ కొనసాగుతున్న మరమ్మత్తు పనులు నత్త నడకతో పోటీ పడుతుండడంతో ఎదురుగా ఒక వాహనం వస్తే మరో వాహనం ముందుకు కదలలేని పరిస్థితి నిత్య కృత్యంగా మారింది. దీంతో ఆ మార్గంలో నిలిచిపోయిన వాహనాలు ముందుకు వెళ్లలేక వెనక్కి మరలిపోలేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తవ్వకాలు జరిపిన గుంతలను త్వరితగతిన పూడ్చి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 25న జోగిపేటలో బజరంగ్దళ్ శౌర్య యాత్ర

**- సభకు బజరంగ్దళ్ అఖిలభారత కన్వీనర్ నీరజ్ రాక**

**- భారీగా ఏర్పాటు చేస్తున్న స్థానిక బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు**

**- దాదాపు 2000 మంది హిందూ యువకిశోరాలతో భారీ బహిరంగ సభ**

**- ఇంటికొక హిందు యువకుడు సభకు తరలిరావాలని పిలుపు**



సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి డిసెంబర్ 22 పుల్కల్ మండల్

బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ తెలిపారు. ఈనెల 25వ తేదీన బజరంగ్ దళ్ అఖిలభారత కన్వీనర్ శ్రీ నీరజ్ దునేరియా ఈ సభకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జోగిపేట ప్రాంతంలో కనీవినీ ఎరుగని రీతిలో, దాదాపు రెండు వేల మంది యువకిశోరాలతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వేలాదిమంది హిందూ యువకిశోరాలకు త్రిశూల్ దీక్ష కార్యక్రమం చేపడుతున్నట్లు అని అన్నారు. శనివారం మధ్యాహ్నం ఆందోల్ లోని గరుడ ఆంజనేయస్వామి దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు మధురనేని సుభాష్ చందర్, చింతల వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మతమార్పిడి పెరిగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మతమార్పిడి మహమ్మారి నుంచి హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు. బజరంగ్దళ్ నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. కొంత మంది హిందువుగా ఉద్యోగాలు సంపాదించాక మతం మారి హిందూ ధర్మంపైనే దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి వారి ఆటలు సాగనివ్వమని, హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ కార్యక్రమాలు అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ధర్మ రక్షణలో రాజీలేని పోరాటం చేయడం.. ఎంతటి వారినైనా ఎదిరించడం బజరంగ్ దళ్ కార్యకర్తలకు కొత్త కాదని గుర్తు చేశారు. శాంతియుతమైన ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించాలని చూస్తే, ఆ విద్వేషాలకు తగిన మూల్యం చెల్లించుకునేందుకు సిద్ధంగా ఉండాలని కొంతమంది అధికారులకు హెచ్చరించారు.జోగిపేట పట్టణంలో ఒక మహా యజ్ఞం చేపడుతున్నామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మహా యజ్ఞం లో పాల్గొనేందుకు ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ యువకుడు కదిలి వచ్చి శక్తి ప్రదర్శన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బజరంగ్దళ్ అఖిలభారత కన్వీనర్ నీరజ్ గారు మన ప్రాంతానికి రావడం అదృష్టమని అన్నారు. సంగారెడ్డి పరిధిలోని దాదాపు 200కు పైగా గ్రామాల నుంచి హిందూ యువకిశోరాలు ఈ బజరంగ్దళ్ ర్యాలీకి తరలివస్తున్నారని. ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం అన్నారు. డిసెంబర్ 25వ తేదీ జోగిపేటలో బజరంగ్దళ్ ఒక అద్భుత చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. హిందూ యువకులంతా కలసికట్టుగా ధర్మ రక్షణ కోసం పాటుపడాలని సూచించారు. హిందూ యువతులను మతమార్పిడి మహమ్మారి నుంచి లవ్ జిహాద్ నుంచి రక్షించు కుంటామన్నారు. ముక్కోటి దేవతలకు నిలయమైన గోవులను రక్షించి, హిందూ ధర్మాన్ని కాపాడు తామన్నారు. దేవాలయాల భూములను కబ్జా కోరల నుంచి కాపాడి, దేవాలయాల ప్రతిష్టను పెంచుతామని వివరించారు. అంతకు ముందు డిసెంబర్ 25వ తేదీన నిర్వహించే భారీ ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను విశ్వహిందూ పరిషత్ నాయకులు విడుదల చేశారు.ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగం సంఘటన కార్యదర్శి మల్లేష్, బజరంగ్దళ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ప్రభు కుమార్ గౌడ్, నాయకులు చిరంజీవి, సురేష్, మనోజ్ కుమార్, కరుణాకర్, శ్రీకాంత్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# సోమశిల దేవాలయన్ని దర్శించుకున్న వెల్జాల్ భక్త బృందం



**- వెల్జాల్ మాజీ సర్పంచ్ బాల కిష్టయ్య**

(ప్రజాజ్యోతి డిసెంబర్22/తలకొండపల్లి)

రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం బిసి కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవంబర్ నెలలో కార్తీక మాసం సందర్భంగా గ్రామం లో కార్తీకం చేసిన భక్తులను గ్రామ మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య ఆధ్వర్యంలో కార్తీకం చేసిన భక్తులను,భక్త బృందం సభ్యులను ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల దేవాలయంన్ని దర్శఅంచుకోడం జరిగింది. బాలకిష్టయ్య మాట్లాడుతు ప్రతి కార్తీక మాసం అనంతరం భక్తులను పుణ్య క్షేత్రలకు తీసుకెళ్లాడం ఎంతో సంతోషంగా వుంది.అందులో భాగంగానే ఈ కార్తీక మాసం ఏడో దశాబ్దం కాలం నాటి అతి పురాతనమైన సోమశిల జ్యోతిర్లింగాల ఆలయాలను దర్శఅంచుకోడం జరిగింది. అవన్నీ పరమశివుడికి అంకితం చేసిన ఆలయాలు కావడంతో అదో ఆధ్యాత్మిక ప్రదేశంగానూ నది ప్రాంగణం, భక్తులతో నదిలో బొట్టింగ్ ప్రయాణం,ఆ మధుర క్షేణాలు ఎప్పటికి మరిచి పోలేను. అనంతరం భక్తులతో పక్కనే ఉన్న సింగోటం నరసింహ స్వామి దేవాలయంన్ని దర్శంచుకొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ప్రతి కార్తీక మాసం భక్తులతో తీర్థ యాత్రలు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తబృందం సభ్యులు శ్రీనివాసులు, కృష్ణయ్య, చంద్రశేఖర్, విజయ్ కుమార్, శ్రీకాంత్, బాలస్వామి, రమేష్, లింగం, కరుణాకర్, శ్రీను, శేఖర్, మారుతీ, నందకిశోర్, బన్నీ, నక్షత్ర, లక్కీ, ఐషు, మల్లీశ్వరి, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# కందాడలో వైభవంగా హనుమాన్ జయంత్రి



– ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రత్నం రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్



**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో వీర హనుమాన్ జయంత్రీ కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ గ్రామంలో పురవీధులలో శోభయాత్ర నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరాధన సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడు అని కొనియాడారు.హనుమంతుడి ధైర్యం, వీరత్వం, మానవత్వం, బలం, జ్ఞానం, భక్తి వంటి లక్షణాలు నేటి యువతరానికి ఆదర్శనీయం అన్నరు. యువత హనుమంతుడి లక్ష్యంతో ధర్మాన్ని కాపాడాలని వారు అన్నారు. స్వామి వారి కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కందవాడ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు మార్గ శిల మాసం చివరలో హనుమంతుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు చేసి రాత్రి భక్తులు భజన కీర్తనలతో స్వామివారిని ప్రార్థిస్తారని తదుపరి రోజు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్రను ఘనంగా నిర్వహిస్తారని ఇది గ్రామంలో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని గుర్రాల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కందవాడ బిజెపి మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్, శేరి రంగారెడ్డి, మల్గరి భుజంగారెడ్డి, శేరీ బాల్ రెడ్డి, గుర్రాల శ్రీపాల్ రెడ్డీ, కేశపల్లి మహేందర్ రెడ్డి, గుర్రాల మహేశ్వర్ రెడ్డి, రవీందర్ గౌడ్, శేఖర్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి విష్ణు శివాలయం అభివృద్ధికి 50లక్షలు మంజూరు

– హర్షం వ్యక్తం చేసిన భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు

– పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

– మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి)**

పురాతన దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. పేదల దేవుడిగా పేరుగాంచిన ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం (అక్కన్న మాదన్న) దేవస్థాన అభివృద్ధి పనులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ 50లక్షలు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ పాలక వర్గం, టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కు అలయ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చామని గుర్తు చేశారు. అనాతి కాలంలోనే ఈ ఆలయానికి రూ.50 లక్షలు మంజూరు చేశారని ఇందుకు గాను తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అనంతరం దేవస్థాన కమిటీ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఆలయానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంచార్జి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధి నిధులకు కృషి చేసిన నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ కు రుణపడి ఉంటామన్నారు. ఈ 50లక్షల నిధులతో ఆలయ రాజగోపురాలు,నీరాలి మండపం, స్వామి వారి పుష్కరిని, పుష్కర ఘాట్ నిర్మాణం చేపడుతామని ఆమె చెప్పారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దెమర్రి విష్ణు శివాలయం అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేయడం పట్ల ఉద్దెమర్రి పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విష్ణు శివాలయానికి మహార్దశ వచ్చినట్లేనని చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్టా బాల్ నర్సింహా, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్,సామల రాజి రెడ్డి, బురిగళ్ళ రమేష్,పార్టీ నాయకులు విష్ణుగౌడ్, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి,బొద్దుల వెంకటగిరిప్రసాద్, తునికి వెంకటేష్, గోపిరెడ్డి,శ్రీధర్ చారి, సత్యనారాయణ, శేఖర్, సుధాకర్, ఆలయ పూజారీ త్రిగుళ్ల వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

-చిన్ననాటి స్నేహితులు ఆత్మీయ పలకరింపు

-చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న స్నేహితులు



**మొయినాబాద్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి)**

వేర్వేరు రంగాల్లో స్థిరపడి వారంతా 18 సంవత్సరముల తర్వాత కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సందడిగా గడిపారు. హయత్ నగర్ లో ఉన్న ఒక హాస్టల్లో 2005 – 2006 చదువుకున్న విద్యార్థులు అట్టసంగా కలిశారు. మొయినాబాద్ మండల్ లో ఉన్న వెంకటాపూర్ వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం 18 సంవత్సరాల అనంతరం అపూర్వ ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట కలుసుకొని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. ఒకరినొకరు తమ జీవితాలలో స్థిరపడిన అంశాలపై చర్చించుకుని ఆనందంగా గడిపి కలిసి భోజనం చేశారు. పాల్గొన్న విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాయవాది చేవెళ్ల జయరత్నం. బిజెపి రంగారెడ్డి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి. బసవ సందీప్ గౌడ్. రాకేష్ గౌడ్. వినోద్ కుమార్. అభివందన్. చందు .శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఎర్రవల్లిలో మైసమ్మ ఎల్లమ్మ బోనాలు

**చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఆదివారం మైసమ్మ ఎల్లమ్మ బోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించు కొని నైవేద్యాన్ని సమర్పి ంచారు. బోనాల పండుగ లో పోతు రాజు విన్యాసాలు ఆకట్టు కున్నాయి. అమ్మ వారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలనిగ్రామాన్ని చల్లగా చూడాలని అమ్మవారిని గ్రామస్తులుప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

– చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పోస్టర్ ఆవిష్కరణ

**చేవెళ్ల డిసెంబరు 22(ప్రజా జ్యోతి):**



బ్రాహ్మణ మహా సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేవెళ్ల నియోజక వర్గం బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య నాయకు లు సృజన్, శ్రీధర్, గీతానందరావు, కన్నా తెలిపారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రాహ్మణ మహా సమ్మేళన కార్యక్రమం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఈ నెల 20 వ తేదీన బ్రాహ్మణ మహా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బ్రాహ్మణ సమ్మేళన కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గ బ్రాహ్మణలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం జరిగే ఈ సమ్మేళనం వివిధ అంశాల మీద జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పూజరులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-2006 బ్యాచ్ విద్యార్థులు 18 ఏళ్ల తరువాత కలుసుకోవడానికి జిపిఆర్ ఫామ్ హౌస్ వేదిక అయ్యింది. 18 ఏళ్ల కిందట విడిపోయి ఉన్నత చదువులు చదివి కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో స్థిరపడ్డారు. అలాంటి పూర్వ విద్యార్థులందరూ చదువులమ్మ ఒడికి మళ్లీ చేరుకొని గత స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఒకరినొకరు పలకరించుకొని వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 2005-2006 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధ్యాయులు నరసింహారావు చంద్రశేఖర్ రెడ్డి రత్నమాల మోహన్ రావు కృష్ణ గౌడ్ సలీం టీవీ మల్లేష్ హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, మధు, మోహన్, నవీన్ గౌడ్, షకీల్, జమీల్, రాధ, సౌజన్య, రాధిక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

శేషసాయినగర్ అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. వినోద్ కన్నా గురుస్వామి 18వ మహాపడి పూజ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. బ్రహ్మశ్రీ రాజన్ గురుస్వామి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. గంగపుత్ర నర్సింగ్‌రావు తన భజన బృందంతో పాటలు పాడుతూ భక్తులను మైమరిపించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

## శ్రీనివాస్ యాదవ్ కు తలకొండపల్లి మండల గ్రామాల సర్పంచులు పరామర్శ

(ప్రజాజ్యోతి డిసెంబర్22/తలకొండపల్లి)



శ్రీనివాస్ యాదవ్ కు తలకొండపల్లి మండల గ్రామాల సర్పంచులు పరామర్శ తలకొండ పల్లి మాజీ ఎంపీపీ సీఎం శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యులు జంగయ్య ఇటీవల మరణించారు. ఆదివారం నాడు సాయంత్రం వెల్జాల్ గ్రామంలో వారి నివాసంలో శ్రీనివాస్ యాదవ్ ను సోదరుడు రవి యాదవ్ ను పరామర్శించి వారి తండ్రి జంగయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ లు దశరథ్ నాయక్, బోస్ వెంకటయ్య, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్, చంద్రయ్య, రాజేందర్ రెడ్డి, నాయకులు నర్సింహ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు

# బిర్యానీలో ఇనుప చువ్వలు..అడిగితె రాడ్లతో దాడి

- చేవెళ్ల చిట్టెం పల్లి గేటు వద్ద ఘటన
- రౌడీ మూకల హోటల్ యాజమాన్యం
- చన్గోముల్ పీఎస్ లో బాధితుల ఫిర్యాదు గాయపడిన కస్టమర్స్ వికారాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

చేవెళ్ల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):

బిర్యానిలో ఇనుప చువ్వలు వచ్చాయని అడిగిన పాపానికి హోటల్ యాజమాన్యం బరితెగించి రౌడీ మూకల్లా రాడ్లు కుర్చీలు కేబుల్ వైర్లతో విచక్షంగా దాడి చేసిన ఘటన పూడూరు మండలం చిట్టెంపల్లి గేటు వద్ద ఆదివారం జరిగింది. బాధితులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ బీజాపూర్ రహదారికి పక్కన ఉన్న నక్షత్ర రెస్టారెంట్లో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం రేగడి ఘనాపూర్ గ్రామానికి చెందిన కే సురేష్, బి శంకర్, బి నాగరాజు, ఎం మహేందర్, బి ప్రశాంత్, ఎం గిరిధర్ ఆదివారం రెస్టారెంట్ కు భోజనం చేయడానికి వెళ్లారు. రెస్టారెంట్లో చికెన్ బిర్యాని కి ఆర్డర్ చేశారు. తింటుండగా చికెన్ బిర్యానిలో ఇనుప చువళ్ళు రావడంతో కస్టమర్స్ ఇదేంటి అని ప్రశ్నించారు. దీంతో హోటల్ యాజమాన్యం ఈ ఇష్యుని పెద్ద చేయకూడదని మటన్ బిర్యానీ తెస్తామని బదులిచ్చారు. దీనికి కస్టమర్స్ అంగీకరించారు. యాజమాన్యం తెచ్చిన మటన్ బిర్యానీలో వైట్ రైస్ తేవడంతో ఇదేంటి మొత్తం వైట్ రైస్ ఉందని కస్టమర్స్ ప్రశ్నించగా హోటల్ యాజమాన్యం క్షణికావేశానికి లోనయ్యారు. అసలు మీ వద్ద డబ్బులు ఉన్నాయా... డబ్బులు కట్టవలసి వస్తుందని లేనిపోని సాకులు చెబుతున్నారని కస్టమర్స్ ను అవమానకరంగా మాట్లాడడంతో బాధిత కస్టమర్స్ హోటల్





యాజమాన్యంను గట్టిగ నిలదీశారు. దీంతో వాగ్వాదం జరిగి హోటల్ బయటనుంచి మూకుమ్మడిగా కర్రలు కేబుల్ వైరు పట్టుకొని వచ్చి విచక్షణ రహితంగా కస్టమర్స్ పై దాడి చేశారు. హోటల్ ముందున్న కుర్చీలు కాళ్లకు వేసుకున్న చెప్పులు విప్పి మరీ కొట్టారు. దెబ్బలను తాళలేక సమీపంలో ఉన్న చిట్టంపల్లి గేటు చౌరస్తాకు పరిగెత్తారు. అంతటితో వారిని వదలకుండా హోటల్ యాజమాన్యం ఆరుగురిలో సురేష్ శేఖర్ నాగరాజు మహేందర్ లను పట్టుకొచ్చి నక్షత్ర హోటల్ సమీపంలో విచక్షణ రహితంగా దాడి చేశారు. ఆరుగురు లో ప్రశాంత్ గిరిధర్ దాడి నుంచి పారిపోయి తప్పించుకున్నారు. బాధితులు చన్ గోముల్ పిఎస్ లో ఫిర్యాదు చేశారు. గాయపడిన వారిని పోలీసులు ఎమ్మెల్సీ వైద్య పరీక్షల నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చన్ గోముల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, డిసెంబరు 22 (ప్రజా జ్యోతి):

పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆయన్ను కేబినెట్ పదవి నుంచి ప్రధానమంత్రి మోదీ తొలగించాలని, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోడీ, అమిత్ షా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై దాడి చేస్తున్నారని, ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా భారత పౌరులు కృషి చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో రైతుబంధు నిధులు దుర్వినియోగం బీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో రైతుబంధు నిధులను రియల్ ఎస్టేట్ భూములు, స్టేట్ హైవే, నేషనల్ హైవే, గుట్టలు, రాళ్లు రప్పలపై రూ.22వేల కోట్లు రైతులకు వ్యతిరేకంగా రైతు బంధు పేరుతో ఇచ్చారని, వారు ముగ్గురిపైన కేసు వేయాలని మల్లురవి డిమాండు చేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి వచ్చి ఒక్క సంవత్సరం అయ్యిందన్న విషయాన్ని మరచిపోయి కేటీఆర్, హరీష్ రావు ఇంకా తామే అధికారంలో ఉన్నామన్న ఊహలో మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిందని,



గతంలో వారు రూ.లక్ష మాఫీ అని నాలుగైదు కంతుల్లో వేస్తే అవి వడ్డీలకే సరిపోయాయని దుయ్యబట్టారు. 64 సంవత్సరాల ఏలుబడిలో రూ.70వేల కోట్ల అప్పుతో రిచ్ స్టేట్గా తెలంగాణను బీఆర్ఎస్ కు అప్పగిస్తే రూ.712 కోట్ల అప్పులు చేసి ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు తైలం శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త సతీష్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని మనస్తత్వంతో ఓ వ్యక్తి ఆత్మహత్య

తాండూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన నర్సగాళ్ళ రమేష్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన నర్సగాళ్ళ రమేష్ (33) సంవత్సరాల వ్యక్తి తో కర్ణాటక రాష్ట్రం మిర్యాణం కు చెందిన అనితా తో 12 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి 10 ఏండ్ల కుమారుడు కూడా ఉన్నట్లు పోలీస్ తెలిపారు. ఇదిలా ఉండగా మద్యానికి బానిసైనా మృతుడు రమేష్ తన భార్య కాపురానికి రావడం లేదనే మనస్తత్వంతో ఎవరు లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరేసుకుని చనిపోయినట్లు వెల్లడించారు. తన కుమారుడు మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి తల్లి అనంతమ్మ పోలీసులకు తెలియజేసినట్లు చెప్పారు. ఈ మేరకు మృతుడి తల్లి నర్సగాళ్ళ అనంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# వనపర్తి నియోజకవర్గాన్ని మొదటి వరుసలో నిలబెడదాం..

- విద్యా వ్యవస్థ పటిష్టత కోసం రూ 530 కోట్ల ప్రతిపాదనలు
- సిఎం విద్యనభ్యసించిన పాఠశాల, కళాశాలలను రాష్ట్రంలోనే మోడల్ గా మార్చుకుందాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, డిసెంబరు 22 (ప్రజా జ్యోతి):




వనపర్తి నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో పట్టిష్ట పరిచేందుకు, ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో,విద్యావ్యవస్థల బలోపేతానికి ఇప్పటికే 530 కోట్ల రూపాయల ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 50 సంవత్సరాల స్వర్ణోత్సవాల కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై వారు మాట్లాడారు. వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బును ఏర్పాటు చేస్తున్నామని, ఈ హబ్ ఏర్పాటుతో 4వ తరగతి నుంచి పీజీ వరకు ప్రతి ఒక్కరం ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని వారు అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో గతంలో జరిగిన విద్యాభివృద్ధి కంటే రానున్న ఐదు సంవత్సరాలలో విద్యాపరంగా అభివృద్ధి చేసి తీరుతానని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి విద్యాభ్యాసం చేసిన ఈ నియోజకవర్గాన్ని కొడంగల్ నియోజకవర్గం సరసన అభివృద్ధి చెందేలా చూస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, కళాశాల పూర్వపు విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్న కలలు సాకరమయ్యేందుకు విద్యార్థినిలు నిరంతరం శ్రమించాలి





- మంచి సంస్కృతి సాంప్రదాయాలతో సమాజంలో పౌరుడిగా ఎదగాలని కోరుతున్నా
- బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్ బంగారు భవిష్యత్ ను ఇవ్వాలని మనసారా కోరుతున్నా...
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ...

మెదక్, కొల్చారం ప్రజాజ్యోతి( ప్రతినిధి ) డిసెంబర్ 22

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించి కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించిచి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విభిన్న సంస్కృతి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు.తదనంతరం విద్యార్థినులు వేసిన పలు ప్రశ్నలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమాధానాలు ఇచ్చారు. క్రీడలలో బ్యాడ్మింటిన్ క్రీడ అంటే ఇష్టమని, భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు ఆదర్శమని, నిరంతరం చదవడం, రాయడం పైనే ఆసక్తి చూపుతానని, పుస్తకాలే తన నేస్తమన్నారు. అంతకంటే ఎక్కువగా పిల్లలతో గడపడం మరింత ఇష్టమన్నారు.చిన్నారులు చక్కని ప్రశ్నలు వేశారని, అవి తనను ఎంతో ఆనందింప జేశాయన్నారు. దేశ భవిష్యత్తు కు పునాదిలాంటి వారని, సమస్యలను అధిగమిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చిన్నతనం నుండే క్రమశిక్షణ తో మెసలుతూ మంచి నాగరికత పుణికి పుచ్చుకొని భవిష్యత్ కు మార్గ




నిర్దేశనం చేసుకోవాలన్నారు.మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ...దేశప్రగతి విద్యార్థుల తరగతి గదులలోనే అని స్వామి వివేకానంద అన్నట్లు చెబుతూ విద్యను ఇష్టత తో అభ్యసించాలన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యాలను ప్రశంసించారు. నరసాపురం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...విద్యార్థినులు భిన్న సంస్కృతులను మేళవిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పునాది లాంటివని, తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాలను సాధించ గలుగుతారన్నారు.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఘనంగా సన్మానించారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రెటరీ అలుగు వర్షిణి అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మనిషకు ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్ కండెమోని శ్రీశైలం



(ప్రజాజ్యోతి డిసెంబర్22/తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి దేవుని పడకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కండమేని శ్రీశైలం ఆదివారం నాడు జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న దేవుని పడకల్ గ్రామానికి చెందిన పులిజాల మనుషనీ పరామర్శించి వారి అమ్మ నాన్న లతో మాట్లాడి వారికి 5000 వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం వారితో పాటు ఈ కార్యక్రమం లో అంబటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

-జి రమేష్ పరిగి మెంటర్





పరిగి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):

పరిగి మండలం లోని ఎంపీపీఎస్ యుపిఎస్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంఈఓ గోపాల్ అదేవిధంగా పరిగి మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను అభినందించారు. శిక్షణ ఫౌండేషన్ చే నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగకరంగా వున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడ పేద విద్యార్థులకు కార్యక్రమాలు చాలా బాగున్నాయని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు కొన సాగించాలని తెలుపుతూ శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.